ప్రజాశక్తి
బుధవారం 26 జూన్ 2024




ఎసిబి వలలో విద్యుత్ శాఖ ఎఇ

నెల్లూరు : నెల్లూరు రూరల్ -2 ఎపిఎస్‌పిడిసిఎల్ సబ్‌స్టేషన్‌పై అవినీతి నిరోధక శాఖ అధికారులు నిర్వహించిన దాడుల్లో విద్యుత్ శాఖ ఏఈ శివశంకరయ్య పట్టుబడ్డారు. మంగళవారం ఎసిబి డిఎస్‌పి శిరీష ఆధ్వర్యంలో సిఐలు శ్రీనివాస్, కిరణ్, ఆంజనేయరెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, నెల్లూరు అవినీతి నిరోధక శాఖ సిబ్బంది నిర్వహిం చిన దాడుల్లో హరిప్రసాద్ నుంచి ఏఈ శివశంకరయ్య రూ.50 వేలు లంచంతీసుకుంటున్న సమయంలో పట్టుకున్నారు. ఏసిబి అధికారులు, బాధితుడు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బాధితుడు హరిప్రసాద్ అక్క చెరువుపాడు ప్రాంతంలోని తన ఇంటికి ఎల్‌టి మీటరు కనెక్షన్ అనుమతి ఇచ్చేందుకు ఏఈకి లంచంగా రూ.80 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని అవినీతి నిరోధక శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు వ్యూహాన్ని అనుసరించి బాధితుడు 50 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకోని మంగళవారం కార్యాలయానికి వెళ్లాడు. ముందుగా అనుకున్న దాని ప్రకారం బాధితుడు హరిప్రసాద్ ఎఈ శివశంకరయ్యకు నగదు అందజేస్తుండగా ఎసిబి అధికారులు కాపు కాసి అదుపులోకి తీసుకున్నారు.



పట్టుబడ్డ ఎఇ



సైదాపురం ప్రాంతంలోని తెల్లరాయి గనులు

వై'చీఫ్' మైనింగ్ దందా..!

○పెద్దల సహకారంతో దోపిడీ
○అతితక్కువ కాలంలో వేలకోట్లు స్వాహా
○మీడియా రంగ ప్రవేశంతో బయటకు
○బయటకొస్తున్న బాధితులు

అధికారం ఉంటే ఎంతటి అవినీతైనా అవలీలగా చేస్తారనడానికి జిల్లాలోని మైనింగ్ దోపిడీ ఉదాహరణ..వైసిపి ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో పొదలకూరు, సైదాపురంతోపాటు ఇతర ప్రాంతాల్లో తెల్లరాయిని విదేశాలకు ఎగుమతులు చేసింది. ప్రభుత్వ స్థలాలు, ప్రయివేటు పట్టా భూములు, ఒక్కటేమిటి అంతా తవ్వేశారు. ఏడాది క్రితం "ప్రజాశక్తి" సైదాపురం మైనింగ్ దోపిడీపై వరుస కథనాలు ఇచ్చిన విషయం తెలిసిందే. వైసిపిలో పెద్ద తలకాయలు ఇందులో కీలక సూత్రధారులు, పాత్రదారులు, అప్పటి ముగ్గురు మంత్రులు ప్రత్యక్షంగానూ ప్రమేయం ఉందని అప్పట్లోనే విమర్శలు వచ్చాయి. . మైనింగ్, ట్రాన్స్‌పోర్టు, రెవెన్యూ, పోలీసు అధికారుల అక్రమాలు చూస్తూ మౌనంగానే ఉండిపోయారు. ఎన్నికలకు ముందు వివాదం ముదరడంతో ప్రభుత్వం కంటితుడుపు చర్యలుగా మైనింగ్ నిలుపుదల చేసిన విషయం తెలిసిందే. అప్పటి వైసిపి నేతల మధ్య కోల్డ్ వార్ సాగి, వైసిపి నేత జగన్ వద్దకు రాయబేరాలు వెళ్లాయి. ఇప్పుడు బాధితులు బయటకు రావడంతో అంతా ఆసక్తి నెలకొంది...

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి ప్రభుత్వంలో ప్రజలకు ఓ వైపు సంక్షేమ పథకాలు అందిస్తూ, మరోవైపు వైసిపి నేతలు ఆర్థికంగా బలంగా తయారుకావడానికి వైసిపి పెద్దలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, కె.నాగేశ్వరావు, వైవి సుబ్బారెడ్డిల సహకారంతో జిల్లాలో పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ జరిగిందనే విమర్శలున్నాయి. కొందరు నేరుగా సైదాపురంలో మైనింగ్ చేశారు. జిల్లాకు చెందిన ఓ మంత్రి, ఆయన బంధువులు ఈ మైనింగ్ గొడవల్లో తీవ్ర వివాదాలు చోటు చేసుకున్నాయి. సైదాపురం మండలంలో దేశంలోనే అత్యంత అరుదైన తెల్లరాయి దొరుకుతుంది. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ కొందరు వ్యక్తులు భూములు లీజుకు తీసుకొని మైనింగ్ చేశారు. అప్పట్లో టన్ను రూ.5 వేలు ఉండగా, రెండేళ్ల క్రితం చైనా మార్కెట్‌లో టన్ను రూ.25 వేల వరకు చేరింది. ఈ విషయం తెలుసుకున్న వైసిపి నేతలు, మంత్రులు సైదాపురంలో వాలిపోయారు. ప్రభుత్వ భూములు చూడలేదు. ప్రయివేటు వ్యక్తులు పట్టా భూములు పట్టించుకోలేదు. స్వయంగా సైదాపురం తహశీల్దారు కార్యాల యం వెనుక ఉన్న కొండను తవ్వుతున్నా అధికారులు కళ్లుమూసుకొని కూర్చున్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రతి రోజూ సుమారు 500 జెసిబిలు, హిటాచీలు, మరో 500 టిప్పర్లు, లారీలు ఇక్కడ పనిచేశాయి. ప్రతి రోజూ ఇక్కడ నుంచి లారీల ద్వార చెన్నయ్ వెళ్లి అక్కడ నుంచి ఓడల ద్వార చైనాకు తరలిపోయాయి. అప్పట్లో ఈ విషయమై ప్రచారం ఉన్నప్పటికీ ప్రజాశక్తి" నేరుగా పరిశీలించింది. అనేక ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి. కొండలు, గుట్టలు చూడకుండా, రాత్రి, పగలు తేడా లేకుండా తవ్వకాలు చేశారు. సుమారు రూ.10 వేల కోట్ల విలువైన తెల్లరాయి తరలిపోయిందని అనధికార అంచనా. ఇందులో అత్యధిక బాగం అప్పటి అధికార వైసిపి నేతలది. స్థానిక టిడిపి నేతలు చిలక్కొట్టుడు కొట్టారు. ఎన్నికలకు ఆర్నెల్ల ముందు తెల్లరాయి దందా జిల్లా వైసిపినే అతలాకుతలం చేసింది. ఒక మంత్రి ఇక్కడ మైనింగ్ చేశారు. తమకు వాటా కావాలంటూ కొందరు నెల్లూరు నుంచి వైసిపి నేతలు వెళ్లడంతో వివాదం ముదిరింది. స్వయంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి వంటి నేతలు సర్దుబాటుచేసినా ఫలితం దక్కలేదు. అప్పటి సిఎం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జోక్యం చేసుకొని పంపకాలు చేసినట్లు తెలిసింది. ఎవరెవరు మైనింగ్ చేయాలి, ఎవరి పాత్ర ఎంత అంటూ లెక్కలు తేల్చారు. ఈ విషయం పత్రికల్లో రావడంతో వైసిపి నేతలు వివాదాల్లో చిక్కుకున్నారు. సిఎం కార్యాలయం ఆఘమేఘాలపై దాడులు చేసి, టిప్పర్లు, జెసిబిలు, పట్టుకున్నారు. ప్రస్తుతం అడపాదడపా మైనింగ్ జరుగు తోంది. నూతన ప్రభుత్వం రావడంతో అప్పటికి మై_నింగ్ దందా ఇప్పుడు బయటప డుతోంది...

వైసిపి పెద్దలే రాబందులు..!

వైసిపిలోని పెద్దలే రాబందులని మైనింగ్ యజమానులు బయటకొస్తున్నారు. మంగళవారం వెంకటాచలం మండలానికి చెందిన మైనింగ్ యజమాని బద్రీనాథ్ సిఐడికి ఫిర్యాదు చేశారు. వైసిపి సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి సహకారంతో బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డితోపాటు కొడవలూరు ధనంజయరెడ్డి, మాజీ మంత్రి కె. నాగేశ్వరరావుల అల్లుడు సందీప్‌లు దౌర్జన్యం చేసి సుమారు రూ.550 కోట్లు దోచుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సైదాపురంలోని తన 240 ఎకరాల్లో 8 మైన్స్ ఉన్నాయని, వీటిలో అడ్డగోలుగా తవ్వకాలు చేశారని పేర్కొన్నారు. 500 నుంచి 600 కోట్ల టన్నుల తవ్వేసి రూ. 6 నుంచి రూ.8 వేల కోట్లు మింగేశారని చెప్పడంతో ఇప్పుడు అందరి దృష్టి మైనింగ్‌పై పడింది. ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంది. మొత్తం విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసు కోవడం తోపాటు, రికవరీ దిశగా అడుగులేస్తుంది. సిఐడి అధికారులు ఫిర్యాదు తీసుకొని విచారణ చేపడుతున్నారు. తవ్వేకొద్ది మైనింగ్ అవినీతి కుప్పలు, తెప్పలుగా బయటపడే అవకాశాలు కనిపిస్తున్నాయి



తెల్లరాయి నిల్వలు

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు :సిఎంఎం పాఠశాలలో గత సంఘటనల ఆధారంగా పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ ఆదేశాలనుసారం మంగళవారం చిన్నబజార్ పోలీసు స్టేషన్ అధికారులు సిఎంఎం పాఠశాల ఆవరణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడంతోపాటు పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. సిఎంఎం పాఠశాల ఆవరణంలో మద్యం, ఇతర మత్తు పదార్థాలు వంటి ఆచూకీ లేకుండా, అసాంఘీ ఎకకార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తూ, ఆకతాయిలకు కౌన్సెలింగ్ ఇస్తూ, నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపడుతూ విజబుల్ పోలీసింగ్ చేస్తున్నామన్నారు. కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిలను, రాత్రి సమయాలలో అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి వారి యొక్క చిరునామా, పూర్తి వివరాలు రికార్డు చేసి, వేలిముద్రలు సేకరిస్తామన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో బడిబాట

ప్రజాశక్తి-నెల్లూరు :గాంధీనగర్ సెక్టార్ పరిధిలోని కల్లూరుపల్లి హెచ్‌బి-2 అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు బడిబాట, గ్రాడ్యుయేషన్ డే, హ్యాండ్‌వాష్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రాజెక్టు సిడిపిఒ ఎం.అన్నపూర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడేళ్లు నిండిన ప్రతి చిన్నారిని అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే విధంగా తల్లిదండ్రులను చైతన్య పరచాల న్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నామన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, డయేరియా నివారణ తదితర అంశాలపై కార్యక్రమానికి హాజరైన తల్లులకు అవగాహన కల్పించారు . ఎక్టారు సూపర్‌వైజర్ ఎన్. సుజాత, అంగన్ వాడీ టీచర్లు, ఎం. వసంతకుమారి, ఎం .విజయమ్మ, కె.శ్రీతులసీ, స్వాతి, ప్రేమవిజేత పాల్గొన్నారు.

గడ్డి వామి దగ్ధం

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలోని పాజెర్ల గ్రామంలో రెండు ఎకరాలకు సంబంధించిన రూ 40, 000 విలువ చేసే వరిగడ్డి వామి నిప్పు రవ్వలు పడడంతో దగ్ధమైన సంఘటన మంగళవార జరిగింది. కందుకూరు నుంచి వచ్చిన ఫైర్ ఇంజన్ మంటలు ఆర్పేందుకు వచ్చేసరికి అప్పటికే పూర్తిగా కాలిపోవడంతో పక్కనే ఉన్న వరిగడ్డి వాములకు నిప్పు అం టకుండా మందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆకతాయిలు కొందరు బీడీ కాల్చి వేసి ఉంటారని స్థానికులు భావిస్తున్నారు.బాధితుడు కుందుర్తి ముసలయ్య అధికారులకి ఫిర్యాదు చేశారు.

నూతన చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :నూతన చట్టాలు జులై 1వ తేది నుంచి అమలులోకి రానున్న నేపథ్యంలో, నూతన చట్టాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి విధులు నిర్వహించాలని ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు. మంగళవారం ఎస్‌పి ఆదేశాల మేరకు జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పోలీసు అధికారులకు కొత్త చట్టాలను అడిషినల్ ఎస్‌పి వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్), (క్రైమ్స్) ,లీగల్ అడ్వైజర్ పాల్గొని నూతన చట్టాలపై పోలీసు సిబ్బ ందికి ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో అవగాహన కలిగి బాధితులకు న్యాయం జరిగేలా విధులు నిర్వహించాలన్నారు. చట్టాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ప్రతి అంశాన్నీ పరిశీలన చేసి అర్థం చేసుకోవాలన్నారు. కేసుల దర్యాప్తు చట్ట పరిధిలో జరపాలని, నియమాలను పాటిస్తే ముద్దాయిలకు శిక్షలు పడతాయన్నారు. భారత ప్రభుత్వం ప్రస్తుత సమాజానికి అనుగుణంగా మార్పులు చేసి వాటి స్థానాలలో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బిఎస్ఎ) అను నూతన చట్టాలను భారత ప్రభుత్వం రూపొందించారన్నారు.అనంతరం లీగల్ అడ్వైజర్ మాట్లడుతూ కొత్త, పాత చట్టాలలో మార్పులు, చేర్పులను క్షుణ్ణంగా వివరించి, సందేహాలను నివత్తి చేశారు. చివరగా ఈ-సాక్ష్యా యాప్, ఎన్‌సిఆర్‌బి సంకలన్ యాప్ గురించి వివరించారు. అడిషనల్ యస్.పి. (అడ్మిన్) సిహెచ్. సౌజన్య, అడిషనల్ యస్.పి.(క్రైమ్స్) ఎవి ఆర్‌పిబి. ప్రసాద్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, సైబర్ సిఐ హుస్సేన్ బాషా, ఎస్ఐ సురేష్ ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ ఉన్నతాధికారులు

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ : ఆనం

ప్రజాశక్తి- నెల్లూరు : జిల్లా సమగ్రాభివద్ధికి అధికా రులందరూ అంకిత భావంతో పనిచే యాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం నగరంలోని సంతపేటలో గల క్యాంప్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, పలు శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి సమావేశమై ప్రజా సమస్యల పరిష్కార దిశగా సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ అధి కారులందరూ జిల్లాను అభివద్ధి పథంలో నడిపించేందుకు ప్రత్యేక కార్యా చరణతో ముందుకు సాగాలని సూచించారు. ప్రధానంగా ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి సాగునీరు, తాగునీరు, రహదారుల నిర్మాణం, గ్రామాల్లో అభివద్ధి పనులు మొదలైన ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దష్టి పెట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, ఆర్ అండ్ బి ఎస్ఈ గంగాధర్, ఈఈ మురళీకష్ణ, ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయతీ రాజ్, సోమశిల ప్రాజెక్టు, జిల్లా పంచాయతీ అధికారి, పలు విభాగాల అధికారులు, పలువురు ఉన్నతాధికారులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.



అధికారులతో చర్చిస్తున్న ఆనం రామనారాయణరెడ్డి

పశువైద్య సహాయకులకు శిక్షణ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మూగజీవాల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కషి చేయాలని వలేటి వారిపాలెం పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కసుకుర్తి వీర బ్రహ్మయ్య సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. మంగళవారం స్థానిక పశుసంవర్ధక శాఖ ఎడి కార్యాలయంలో ఇటీవల మండలంలోని పలు సచివాలయాలకు నూత నంగా నియమితులైన పశు వైద్య సహాయకుల శిక్షణలో భాగంగా వారికి ఎడి బ్రహ్మయ్య పలు సూచనలు చేశారు.. సంచార పశు వైద్యాధికారి డాక్టర్ కేశంరెడ్డి వాసంతి, పశుసంవర్ధక శాఖ సహాయకులు సిహెచ్ కొండారెడ్డి, మౌనిక, మహిత, వాణి, సజన, దినేష్, సవడయ్య ఉన్నారు.



బొల్లి ప్రాణాంతకం కాదు..

ప్రజాశక్తి-నెల్లూరు : వరల్డ్ విటిలిగో డే సందర్భంగా మంగళవారం, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బందావనంలోని శ్రీస్కిన్ అండ్ హెయిర్ క్లినిక్‌లో విటిలిగో (బొల్లి) పై అవగాహన కల్పించారు. డాక్టర్ శ్రీలత రెడ్డి మాట్లాడుతూ (బొల్లి) విటిలిగో అనేది ప్రాణాంతకం కాదనాన్రు. ఆ మాటకొస్తే అసలు అది జబ్బేకాదని, అయినా తీవ్ర మానసిక వేదనకు గురవుతుంటారన్నారు. నలుగురిలోకి వెళ్లడానికి నామోషీపడుతూ, ఆత్మ న్యూనతకు లోనవుతుంటారన్నారు. శరీరంపై కనిపించే అన్ని తెల్ల మచ్చలు బొల్లికాదని చర్మంలో మెలనో సైట్ కణాలు తగ్గడం వల్ల బొల్లివ్యాధి సోకుతుందన్నారు. బొల్లి చికిత్సలో పూత మందులు, టాబ్లెట్లు, ఫోటోతెరపి లేజర్, సర్జరీలు అందుబాటులో ఉన్నాయన్నారు. పి.హెచ్.పి నాయకులు డాక్టర్ శ్రీలత రెడ్డిని ఘనంగా సన్మానించారు. పిహెచ్‌పి జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, నరసాపురం ప్రసాదు, ఉప్పలపాటి రామదాసు, చిట్లూరి వీరయ్య పాల్గొన్నారు.



శేషన్నకు ఘన నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 5వ డివిజన్ పరిధిలోని వైకుంఠపురం ప్రాంతానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు, సిపిఎం సానుభూతిపరుడు టి.శేషన్న (71) అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఈ సమాచారం తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మృతుడు శేషన్న గృహానికి చేరుకొని ఆయన భౌతికఖాయంపై పార్టీ జెండా కప్పి నివాళి అర్పించారు. మృతుడు శేషన్నకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ వేషయ్య పార్టీ సానుభూతి పరుడుగా పనిచేశారన్నారు. ప్రజాశక్తి దినపత్రిక ఏజన్సీ నిర్వహణను నిర్వహించారన్నారు. ఆయన మృతి పార్టీకీ తీరని లోటన్నారు. శేషన్న కుటుం బానికి పార్టీ ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తుందన్నారు. శేషన్నకు నివాళి అర్పిం చినవారిలో జిల్లా కార్యదర్శి మూలం రమేష్, నాయకులు ఎం మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసులు, జి నాగేశ్వరరావు, పి.చంద్రారెడ్డి, పి సూర్యనారాయణ, పులిమీశ్రీధర్, మూలం.ప్రసాద్,బి. నరసింహ, ఎ శ్రీనివాసులు రెడ్డి, చిరంజీవి, చెంగయ్య, ఏమేలు, జగన్నాథం, దాము,రవుఫ్, కత్తి.చిన్న, తిరుపాల్ ఉన్నారు.



శేషన్న భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

కనీస వేతనం అమలు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ప్రభుత్వ సంస్థ ల్లో పనిచేసే ఎన్.ఎం.ఆర్ మరియు దినసరి ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.లవన్న అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని శంకరన్ హాలులో ప్రభుత్వ సంస్థ ల్లో ఎన్.ఎం. ఆర్ ,దినసరి వేతనాల ఉద్యోగులకు కనీస వేత నాల అమలుపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో 2024-25 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ సంస్థ ల్లో పనిచేసే ఎన్. ఎం.ఆర్ ,దినసరి వేతనాల ఉద్యోగులకు వేతనాలుఅమలు చేయడానికి కమిటీ నిర్ణ యించిందన్నారు. సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఎస్.ఇ అశోక్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్.ఇ గంగా రావు,బి. ఎస్.ఎన్. ఎల్ జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలోని స్కానింగ్ సెంటర్లలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కార్యాలయంలో పిసి పిఎన్డిటి (గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం) కమిటీ సమావేశం నిర్వహించారు. వైద్యులు, ఎన్జీవో నాయకులు హాజరయ్యారు. ఆడపిల్లల సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, స్కానింగ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు, భ్రూణ హత్యల నివారణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆడపిల్లల ప్రాధాన్యత, ఆవశ్యకతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, బాలిక విద్యను ప్రోత్సహించడం వంటి అంశాలపై కమిటీ సభ్యులు చర్చించారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకి ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుందని, ఆడపిల్లల ప్రాధాన్యతపై సమాజంలో అవగాహన కల్పించాలన్నారు. ఆడపిల్లల గొప్పతనం, ఆవశ్యకతపై గ్రామ, మండల స్థాయిలో ర్యాలీలు, పాఠశాలలు, కళాశాలల్లో వక్తత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు.

మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత

సమాజంలో మహిళల ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ గీతా లక్ష్మి అన్నారు. ఎక్కువమంది సంతానాన్ని కన్నడం, ఎక్కువసార్లు ఆపరేషన్లు చేయడం ఆడవారి ఆరోగ్యానికి ప్రమాదకరమని, ప్రతిఒక్కరు కూడా అవగాహనతో ఒక్కరు ముద్దు.. ఇద్దరు హద్దు అనే నినాదాన్ని పాటించాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. వైద్యులు గీతా లక్ష్మి, డాక్టర్ కిరణ్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, ఎన్జీవో నాయకులు కుసుమ కుమారి, శ్రీనివాసరావు, డెమో అధికారులు శ్రీనివాసరావు, కనకరత్నం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ

నిబంధనలు పాటించని కళాశాలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు :

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇంటర్; డిగ్రీ ఫార్మసీ ఒకే క్యాంపస్ లో నిర్వహిస్తూ పేద విద్యార్థుల వద్ద ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్న లేండి కాలేజీ యాజమాన్యంపై విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళ వారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఈ మేరకు పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేసింది. విద్యాశాఖ ఉత్తర్వులను పట్టించు కోకుండా వ్యవహరించడం దారుణమన్నారు. జిల్లాలోని రాజుపాలెంలో శ్రీ సాయి లెండి డిగ్రీ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మెండా.శ్రీహర్ష తెలిపారు. అక్రమంగా ఓకే క్యాంపస్ లో రెండు వేర్వేరు పేర్లతో ఇంటర్, డిగ్రీ మరియు ఫార్మసీ కళాశాలలు నిర్వహిస్తూ ఫీజు దోపిడీ చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా విద్యాధికారులు మేల్కొని శ్రీ సాయి లెండి విద్యాసంస్థలు గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.


సమస్యలు పరిష్కరించరూ..!

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీలో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. అనేక వార్డుల్లో తాగునీరు సక్రమంగా రాక ఇబ్బంది పడుతునాన్రు. కొన్ని వార్డుల్లో అరకొరగా వస్తున్న నీటితో తిప్పలు పడుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం పూట నీరు సరఫరా అయ్యే ప్రాంతాల్లో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. కుళాయిల్లో నీటి సరఫరా జరగడం లేదని లేదని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటున్నారు. పట్టణంలోని పడమర మంగళపాలెంలో నీరు రావడం లేదు. వీధిలైట్లు కూడా సక్రమంగా వెలగడం లేదు. పాత బ్యాంకు బజార్లో వీధిలైట్లు సక్రమంగా వెలగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితి పట్టణంలోని అనేక ప్రాంతాల్లో ఉంది. పారిశుధ్య పరిస్థితి మ రింత అధ్వానంగా ఉందని చెబుతున్నారు. కొత్త ప్రభుత్వ పరిపాలనలోనైనా సమస్య లకు పరిష్కారం చూపాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

మైనింగ్ అక్రమాలపై సిఐడికి ఫిర్యాదు

ప్రజాశక్తి-నెల్లూరు

సైదాపురం మండలం, జోగుపల్లి పరిసర ప్రాంతాల్లో వైసిపి నాయకుల అండదండలతో గడిచిన రెండేళ్లుగా యథేచ్ఛగా అక్రమ పద్ధతుల్లో మైనింగ్ దోపిడీ జరిగిందని సిద్దేశ్వర మినరల్స్, విఘ్నేశ్వర మినరల్స్ యజమాని ఆదూరి బద్రీనాథ్ ఆరోపించారు. మంగళవారం నగరంలోని సిఐడి కార్యాలయానికి చేరుకున్న ఆయన వైసిపి నాయకుల అక్రమ మైనింగ్ వ్యవహారంపై విచారణ చేపట్టి న్యాయం చేయాలంటూ సిఐడి డిఎస్‌పికి ఫిర్యాదు చేశారు. అదూరు శ్రీచరన్, కష్ణయ్యలను అడ్డుపెట్టుకుని గత ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సజ్జల రామకష్ణా రెడ్డి కనుసన్నల్లో బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి, డిఆర్ హోటల్ యజమాని కొడవలూరు దనుంజయ్ రెడ్డి, సజ్జల భార్గవ్, మాజీ మంత్రి కారుమూరు నాగేశ్వరరావు అల్లుడు సందీప్ అక్రమంగా మైనింగ్ దోపిడీ చేశారని ఆరోపించారు. తనను బెదిరించి ప్రభుత్వం నుంచి తాను అనుమతి పొందిన 8 మైనింగ్ క్వారీలను లాక్కొన్నవారిపై చర్యలు తీసుకోవాలని సిఐడి అధికారులకు బద్రీనాథ్ విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి నాయకులు అక్రమంగా మైనింగ్ వ్యాపారం నిర్వహించి సుమారుగా రూ.550 కోట్ల నుంచి రూ.800 కోట్ల వరకు దోపిడికి పాల్పడ్డారన్నారు. అక్రమ మైనింగ్‌కి పాల్పడిన బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి దేశం వదలి విదేశాలకు వెళ్లిపోయే ప్రమాదం ఉందని , ప్రభుత్వం స్పందించి అతని పాస్‌పోర్టును తక్షణమే రద్దు చేయాలని సూచించారు. బిరదవోలు శ్రీకాంత్‌తో పాటు డిఆర్ ఉత్తమ్ హోటల్ యజమాని కొడవలూరు దనుంజయరెడ్డి, గత ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి తనయుడు సజ్జల భార్గవ్, మాజీ మంత్రి కారూమూరు నాగేశ్వరరావు అల్లుడు సందీప్‌లపై ప్రభుత్వం విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంపై గత ప్రభుత్వ హాయాంలోనే మంత్రుల దృష్టికి,జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా స్పందన కనిపించలేదన్నారు. ఆ అక్రమ వ్యవహారాన్ని బహిరంగ పరిచామన్న కోపంతో తమపై అక్రమంగా కేసులు బనాయిస్తామని బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. సిద్దలయ్య కొండ దేవస్థానం ని అనుకుని భారీగా తవ్వకాలకు పాల్పడ్డారని, ఈ వ్యవహారంపై తాము హైకోర్టును ఆశ్రయించి కేసు దాఖలు చేశామన్నారు. మైనింగ్ తవ్వకాలు నిలిపివేయాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నా ఉల్లంఘించారన్నారు. తమ ప్రాం తంలోని వైసిపి చోటా నాయకులు ఆదారు శ్రీచరన్, కృష్ణయ్య అనే వారి అడ్డం పెట్టుకోని అక్రమమైనింగ్ దందా చేశారన్నారు. లక్షా యాభైవేల టన్నుల వరకు మైకా క్వార్ట్జ్‌ను అక్రమంగా దోపిడి చేశారన్నారు. రూ.6 వేల కోట్ల నుంచి 8 వేల కోట్ల వరకు దోపిడికి గురైందన్నారు. ఈ వ్యవహారంపై సిఐడి విచారణ చేపట్టి అక్రమంగా మైనింగ్ వ్యాపారం చేసి వేల కోట్ల రూపాయలు దోపిడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న బద్రీనాథ్

పూడికతీత పనులు చేపట్టాలి..


ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

వర్షాకాలంలో వరద నీరు ప్రవహించేందుకు వీలుగా అన్ని ప్రధాన డ్రెయిన్లు కాలువల్లో పూడికతీత పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, అధికారులను ఆదేశించారు. స్థానిక 14వ డివిజన్ బాలాజీ నగర్ ప్రాంతంలో జరుగుతోన్న పారిశుధ్య నిర్వహణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. డ్రెయిను కాలువల పూడికతీత నిర్వహించాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ భువనేశ్వర్ ప్రసాద్ అందించిన వినతి మేరకు వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న డీ సిల్ట్ పనులను పర్యవేక్షించారు. డ్రెయిను కాలువల నుంచి తొలగించిన సిల్ట్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. డ్రెయిను కాలువల్లో ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలను నేరుగా వేయరాదని, ప్రవాహానికి అడ్డంకిగా మారుతాయని స్థానిక ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, ఇంజినీరింగ్ విభాగం ఈ.ఈ సంజయ్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయం కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ స్థలాల్లో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు దారుణం : జనసేన

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వ స్థలాల్లో వైసిపి కార్యాలయాలను నిర్మించడం దారుణమని జనసేన పార్టీ జిల్లా నేత నూనె మల్లికార్జున యాదవ్ విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా కబ్జాలకు గురైన ప్రభుత్వ స్థలాలను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వెంకటేశ్వరపురం ప్రాంతంలో కబ్జాకు గురైన స్థలాన్ని జనసేన పార్టీ నాయకులు మంగళ వారం పరిశీలించారు. జనసేన నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ పార్టీ కార్యాలయాల నిర్మాణ వ్యవహారంలో గత ప్రభుత్వ తీరుపై నూనె మల్లికార్జున యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వాలు వాటిని అన్యాక్రాంతం చేయడం బాధాకంమన్నారు. అక్రమాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలి డిమాండ్ చేశారు. నగరంలోని వెంకటేశ్వరపురం ప్రాంతంలో జరిగిన ఘటనపై జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాధితుల పట్ల స్పందించడం అభినందనీయమన్నారు. తమ పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన పేర్కొన్నారు. జనసేన పార్టీ నాయకులు శ్రీరామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, వీర మహిళలు నాగరత్నం యాదవ్, వై రవి, కే కష్ణారెడ్డి, జి హరి రెడ్డి, గుర్రం కిషోర్, ఎం సురేష్, పవన్, డి సురేష్, శ్రీకాంత్, మహేష్, హసీనా, శర్మ , ప్రశాంత్ గౌడ్ ఉన్నారు.



విద్యార్థులకు పరామర్శ

నెల్లూరు : మామాళ్ల మత్తులో గిరిజన విద్యార్థులు ఆరోగ్యాన్ని గాలికొదిలేసిన ఐటిడిఏ పిడిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేయాలని, చెన్నురూ ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహధికారి, కళాశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.సి పెంచలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో యానాది సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య తిరుపతి జిల్లా చెన్నూరు ప్రభుత్వ గిరిజన బాలుర హాస్టల్‌కు చెందిన 21 మంది విద్యార్థులు డయేరియా వ్యాధితో బాధపడుతూ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ ఉండటంతో వారిని పరామర్శించారు డాక్టర్లతో మాట్లాడుతూ పేద గిరిజన విద్యార్థులకు సరైన వైద్య సదు పాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ వసతి గృహంలోని విద్యార్థులకు డయేరియా రావడానికి బూజు పట్టిన కందిపప్పు, వస్తువులు వాడడమే ప్రధాన కారణమన్నారు. మున్సిపాలిటీ వాటర్ కారణమైతే గ్రామస్తులకు ఎందుకు డయేరియా రాలేదని ప్రశ్నించారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, ప్రధాన కార్యదర్శి మాకాని రవీంద్రబాబు, మహిళా అధ్యక్షురాలు చెఃబేటి ఉష, రాష్ట్ర ఉపాధ్యక్షులు తలపల చంద్రమౌళి, తిరుపతి జిల్లా అధ్యక్షులు తలపల మల్లికార్జున, ఇండ్ల మల్లి, ప్రభావతి, పోలయ్య, విజయమ్మ, మహేంద్ర, బాలసుబ్రమణ్యం ఉన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం జరిగిన పదవ తరగతి ఫలితాలలో మొదటి మూడు స్థానాలు సాధించిన కలిశెట్టి జ్ఞాపిక, ఐందూరు శ్రీ ప్రసన్న, పవన్ కళ్యాణ్‌కు వేమన ఓబయ్య, జయ రత్నమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు శ్యాంప్రసాద్, వెంకట సురేష్, కృష్ణకిషోర్‌లు రూ.10వేలు, రూ.7500, రూ.5వేల వంతున నగదు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం వేమన వెంకట సురేష్ ఇనడాగిని ఆధ్వర్యంలో యూనివర్సిటీ గౌరవ గవర్నర్‌గా ఎంపికైన సందర్భంగా కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. వేమన శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పదని, చదువులో ముందంజలో ఉండే విద్యార్థులకు సహకారాన్ని అందించడానికి తాము ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటామని, ఈ పాఠశాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయన్నారు. విశ్రాంత ఎంఈఓ కొన్నా సత్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కలిశెట్టి వెంకట రమణయ్య, కలిశెట్టి రాజేంద్ర కుమార్, వనం నరసింహులు, ఉపాధ్యాయులు డి.వి.రమణయ్య, అశోక్, పెంచల రావు, మల్లికార్జునస్వామి, శివకరయ్య, చైతన్య, మురళీకృష్ణ, సయ్యం, తదితరులున్నారు.

మొక్కుతీర్చుకున్న టిడిపి నాయకులు



ప్రజాశక్తి-కోవూరు : కోవూరు నియోజకవర్గంలో వేమిరెడ్డి దంపతులు భారీ మెజార్టీతో గెలిచి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా దారపనేని శ్రీనివాసు నాయుడు ఆధ్వర్యంలో జమ్మిపాలెం రోడ్డు శ్రీ పోలేరమ్మ దేవస్థానంలో సుమారు 250 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీ గెలిచి ప్రమాణస్వీకారం చేశారు. కోవూరు నియోజకవర్గం శాసనసభ్యురాలుగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గెలుపొంది ప్రమాణం స్వీకారం చేశారు. పడుగుపాడు టిడిపి నాయకులు కలిసి అమ్మవారికి అతి ముఖ్యమైన రోజు మంగళవారం పోలేరమ్మ కల్పకం ఉండాలని వారిద్దరూ ఎప్పుడు ఆయురారోగ్యాలతో, ఆష్టైశ్వర్యాలతో, ఉన్నతమైన పదవుల్లో ఉండాలని ఆకాంక్షిస్తూ, మొక్కు తీర్చుకోవడం జరిగింది. టిడిపి నాయకులు విన్న కోట రాళ్ళ, కోవూరు నియోజకవర్గం మైనార్టీ కార్యదర్శి షేక్ ఫిరోజ్, ఎ.సి.బి. షేక్ మహమ్మద్ షఫీ, అబ్బూరి శ్రీనివాసులు, కాశీరత్నం, జయ, యాకసిరి లోక్ సాయి, ఈదురి ప్రసాద్, టిడిపి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

కావలి రోటరీక్లబ్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి-కావలి : కావలి రోటరీక్లబ్ కార్యాలయంలో సోమవారం రాత్రి కావలి రోటరీక్లబ్ 2024-25 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జానవిజ్ఞాన వేదిక, రెడ్‌క్రాస్, క్రియాశీలక సభ్యులు, యోగా గురువు సేవాతత్పరులు, ఎస్.స్వర్ణలత, రోటరీ క్లబ్ అధ్యక్షులుగా, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త జె.వి.వి. సభ్యులు మొహమ్మద్ సలీం బేగ్ రోటరీ క్లబ్ కార్యదర్శిగా ప్రకటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వీరిద్దరు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో ముందుంటారని, అంకిత భావంతో విధులు నిర్వహించి కావలి రోటరీ క్లబ్‌కు మంచిపేరు ప్రతిష్ఠలు తేవాలని కోరారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్.ఖాదర్ బాషా, విశ్రాంత లెక్చరర్ ఎం వి ఎన్ ప్రసాద్ రావు, డాక్టర్ ఆనంద్, జె.వి.వి. జిల్లా జి.కళ్యాణ్, జె.వి.వి.నాయకులు మురళీకృష్ణ, జాగో సంస్థ జమీర్, తదితరులు హాజరై, దుస్సాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు.

టిడిపి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని మారంరెడ్డిపల్లి పంచాయతీకి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కలివెల దానమయ్య జబ్బుల అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని మంగళవారం ఉదయగిరి మాజీ ఎంఎల్‌ఎ కంభం విజయరామిరెడ్డి దంపతులు కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి, టిడిపి సీనియర్ నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి, నేలటూరి జాషువా, కలువెల బాబు, తదితరులున్నారు.

దయేరియా నివారణపై సమీక్ష

ప్రజాశక్తి-అనంతసాగరం : స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో డయేరియాపై మండల అధికారులతో ఎంపిడిఒ తాజ్ మస్తాన్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున గ్రామంలోని తాగునీరుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పైపులైన్లు లీకేజీ కాకుండా చూసుకోవాలని, వాటర్ ట్యాంకులు వద్ద పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ సుదర్శన్, పంచాయతీ విస్తరణ అధికారి రమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసామగ్రి అందజేత

ప్రజాశక్తి-సంగం : మండలంలోని అన్నారెడ్డిపాలెం గ్రామంలోని గిరిజన కాలనీలోని గిరిజన పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు బుచ్చిరెడ్డిపాలెం సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పలకలు పెన్సిల్స్ పెన్నులు ఎరేజర్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఎస్కాని బాషా మాట్లాడారు. సహాయం చేసిన పవన్ భాషా సాహెబ్ రిటైర్డ్ ఉపాధ్యాయులు, గణేందర్లకు తన సంస్థ తరపున కృతజ్ఞతలు అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు షేక్ ఖాదర్ భాషా, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని ఎంపియుపిఎస్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను బుధవారం స్థానిక మండల ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, పాఠశాల విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం స్వయంగా రుచి చూసి సరైన రీతిలో అందిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు.

మాదకద్రవ్యాలు హానికరం

ప్రజాశక్తి-కావలి : సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం మానవాళికి ప్రమాదకరమని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. జూన్ 26న అంత ర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల వినియోగ నిషేధ చట్టాలపై అవగాహన పెంపొందించాలని కోరారు. సమాజంలో యువత చెడు మందు, గంజాయి, బ్రౌన్ షుగర్ వంటి మత్తు పదార్థాలను సేవించడం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

బండలాగుడు పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన అనంతపురం గంగమ్మ అమ్మవారి తిరునాళ్ల ఆఖరి రోజున బండలాగుడు పోటీలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నం ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఎంతో ఆసక్తికరంగా జరిగిన ఈ బండలాగుడు పోటీలలో బద్వేల్‌కు చెందిన ఎద్దు గెలుపొందాయి. గెలుపొందిన ఎద్దుకు రూ.25వేల ప్రథమ బహుమతిని మన్నం ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ద్వితీయ స్థానం మైదుకూరు తృతీయ స్థానం కడప జిల్లా కైవసం చేసుకున్నాయి. గత ఏడాది ఉత్సవాలలో పోలీస్లకు ఈ ఏడాది భక్తులు అధికసంఖ్యలో హాజరు అవ్వడం విశేషంగా మారింది.

ముగిసిన గంగాభవాని తిరునాళ్లు

ప్రజాశక్తి-ఉదయగిరి : కొర్నిబలు తీర్చే అమ్మ గంగాభవాని అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకట రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొండాయపాలెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ అనంతపురి గంగాభవాని అమ్మవారి తిరునాళ్లు మంగళవారంతో ముగిసాయి. మునుపటి వలెను సుమారు వందేళ్ల చరిత్ర కలిగిన ఈ గంగమ్మ తిరునాళ్లకు మొక్కులు చెల్లించుకోవటానికి, మొక్కులు కోరుకొనేందుకు అనేక ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో అన్నివర్గాల ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. నియోజకవర్గంలోని ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.

బలరామిరెడ్డికి నివాళులు

ప్రజాశక్తి-అల్లూరు : బోగోలు మండలం చెన్నారాయునిపాలెంకు చెందిన కోట బలరామిరెడ్డి మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి చెన్నారాయునిపాలెంలోని వారి నివాసానికి చేరుకొని బలరామిరెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శి లేబట్టి సుధీర్, నాయకులున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-కోవూరు : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోవూరు ఎస్‌ఐ రంగనాథ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణపై పలు అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. జూన్ 26న మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహిస్తున్నారని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కల్పించారు.

భూమిని ఆక్రమించేందుకు యత్నం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని రాజుపాలెం బస్‌షెల్టర్ సమీపంలో నెల్లూరు - ముంబై జాతీయ రహదారి పక్కన ఉన్న డి పట్టా భూమిని ఆక్రమించేందుకు కబ్జాదారులు ప్రయత్నం చేశారు. వివరాల్లోకి వెళితే.. చుంచులూరు గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 466లో 11ఎకరాల భూమి ఉంది. అదే సర్వే నెంబర్లో 1991లో భోగ్యం వెంకటేశ్వర్లుకు రెవెన్యూ అధికారులు 3 ఎకరాలు డీ పట్టా మంజూరు చేశారు. 8ఎకరాల భూమిని మరో ఇద్దరికీ పట్టాలు ఇవ్వగా వారు ఇతరులకు అమ్మేశారు. ప్రస్తుతం వెంకటేశ్వర్లు మండల సర్వేయర్‌తో తమ భూమిని సర్వే చేయించి పొలం చుట్టూ కంచె వేశారు. 8ఎకరాల



ఫెన్సింగ్ రాళ్లను తొలగించిన కబ్జాదారులు

పొలం అమ్మిన వారు 3ఎకరాలు పొలం మాది అంటూ గొడవలకు దిగారు. భూ యజమాని వెంటనే రెవెన్యూ అధికారులకు భూసమస్యను పరిష్కరించాలని మండల కార్యాలయంలో అర్జీ ఇవ్వగా రెవెన్యూ అధికారులు వచ్చి పరిశీలించి రికార్డులు పరంగా వెంకటేశ్వర్లు హక్కుదారుడని తెలిపారు. భూయజమాని అనారోగ్య కారణాలు వల్ల హైదరాబాద్ వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సోమవారం అర్ధరాత్రి పొలం చుట్టూ ఉన్న ఫెన్సింగ్ రాళ్లను విరగ్గొట్టగా రూ.60వేలు నష్టం వాటిల్లిందని వాపోయారు. దానికి కారణం కొండారు వేమయ్య, ముద్దలూరు నారాయణ ధ్వంసం చేశారని అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో కబ్జాదారులు ప్రభుత్వ, పట్టా భూములను కబ్జా చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు.

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-సీతారామపురం

నూతన ప్రభుత్వం ప్రకటించిన మెగా డి.ఎస్.సి.లో అప్రెంటీస్ విధానం లేకుండా నోటిఫికేషన్ విడుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య, యుటిఎఫ్ సీతారామపురం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భోగ్యం శ్రీనివాసులు, గొట్టిపాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడారు. గతంలో యూనియన్లు అనేక సంవత్సరాల పాటు పోరాటాలు చేసి దుర్మార్గమైన అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయించాయని, మళ్లీ గత ప్రభుత్వంలో ఇచ్చిన డిఎస్సి నోటిఫికేషన్‌లో అప్రెంటీస్ విధానాన్ని తెస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందేనని అన్నారు. కావున నూతన ప్రభుత్వం వెంటనే అప్రెంటీస్ విధానం లేని



మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

డిఎస్‌సి ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జి.ఒ. నెంబర్ 117ను రద్దు చేసి ప్రాథమిక తరగతులను తిరిగి ఆయా పాఠశాలలకు పంపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిసి ఎం.కొండయ్య, రంతుజాని, పేరాల శ్రీనివాసులు, అన్నంగి ప్రసాద్, ఆనందేశ్వరయ్య, లక్ష్మయ్య, ఆరవ సురేష్, మహేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆగిన ఉద్యానవనం పనులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణానికి ఉద్యానవనం అందని ద్రాక్ష లాగా మిగిలింది. ఉద్యానవనం సహకారం చేయాలని ప్రయత్నాలు చేసినా అవి అర్ధాంతరంగా ఆగిపోయాయి. అదే కోవలోకే ఎపి టిడ్కో ఆవరణంలోని ఉద్యానవనం చేరింది. ఆత్మకూరు పట్టణంలో ఇప్పటివరకు నాలుగు ప్రాంతాలలో ఉద్యానవనాలు నిర్మించాలని సంకల్పించారు. సోమశిల నీటి శుద్ధి విభాగం పక్కన బస్టాండ్ సమీపంలోని ఎస్‌సి కాలనీ మధ్యలో ఆత్మకూరు చెరువు సోమశిల రోడ్డుకు మధ్యలో ఎపిటిడ్కో భవనాల మధ్యలో నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. వీటిలో సోమస్లా నీటి శుద్ధి విభాగం వద్ద మంజూరైన ఉద్యానవనం పనులు అర్ధాంతరంగా ఆగాయి. ఈ ఉద్యానవనం



ఆగిన ఉద్యానవన పనులు

కోసం తెచ్చిన వ్యాయామ పరికరాలు పాత పురపాలక కార్యాలయం ఆవరణంలోని నేతాజీ క్లబ్‌లో ఏర్పాటు చేశారు. ఎస్‌టి కాలనీ మధ్యలో ఉద్యానవనం పనులు అలానే ఆగాయి. చెరువు పక్క ఉద్యానవనం. బోట్ షికారు పనులు కార్యరూపం లోకి రాలేదు. ఎపి టిడ్కో సముదాయం మధ్యలో ఉద్యానవనం పనులు అలానే కొంత జరిగి నేడు ఆగిపోయాయి. టిట్కో భవనాల ఉద్యానవనంతో పరికరాల ఏర్పాటు తెచ్చారు. అయితే ఈ పరికరాల బిగించక అలానే టిడ్కో భవనాల పక్కన వేసి వదిలేశారు. దాంతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ అన్నట్లు ఈ వ్యాయామ సామగ్రి తీరు మారింది. సంవత్సరాల తరబడి వీటిని నిర్లక్ష్యంగా వదిలేయడంతో విమర్శలు నెలకొన్నాయి. అయినా అధికారులు వీటిని ఏర్పాటు చేయడంపై నిలపలేదు. మధ్యలో నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి

ఎపి ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని కావలి డివిజన్‌లోని విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ (జె.ఎ.సి) ఆధ్వర్యంలో డివిజనల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, అనంతరం కావలి డివిజనల్ ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కె.బెనర్జీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జెఎసి తరుపున 327 యూనియన్ సెక్రటరీ ఎస్.కె. సంధాని బాషా, ప్రెసిడెంట్ పి.వేణుగోపాల్ రెడ్డి,



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

1104 యూనియన్ తరుపున ఎ.శ్రీనివాసులు, యు.డబ్ల్యు, ఒసి యూనియన్ తరుపున పెంచల నాయుడు, బి.దేవి ప్రసాద్, ఎస్.సి., ఎస్‌టి యూనియన్ తరుపున ఓ.కమల్‌కుమార్, డి.కృష్ణ మోహన్, బి.సి.యూనియన్ తరుపున బి.సత్యం, పి.ప్రసాద్, రీజనల్ నాయకులు కొండపల్లి శ్రీనివాసులు(1104), ఎస్.లక్ష్మి రెడ్డి (327), బి.శ్రీనివాసులు (ఒ.సి.యూనియన్) అందరు కలిసి, కార్మికుల సమస్యలపై డి.ఇ.ఇ.ఇ.కి నోటీసు ఇచ్చారు.

దర్జాగా దగ్గాయి చెరువు కబ్జా..

ప్రజాశక్తి-మర్రిపాడు

గత ప్రభుత్వ హయాంలో స్థానిక వైసిపి నాయకులు అండతో వేరే జిల్లాకు చెందిన ఓ బడా భూస్వామి పడమటి నాయుడుపల్లిలోని దగ్గాయి చెరువును కబ్జా చేసి చేపల చెరువుగా మార్చుకొని చేపలు పెంచుతూ చెరువుపై పెత్తనం చెలాయిస్తూ పశువులను సైతం ఎండాకాలం నీళ్ల తాగనివ్వకుండా వలలు కట్టి కట్టుదిట్టం చేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ కార్యాలయంలో ఇఒపిఆర్‌డి మస్తాన్ ఖాన్‌కు గ్రామస్తులు సబ్బీర్, సురేష్, బగాది శ్యాంబాబు, రవి అర్జీ ఇచ్చారు. గ్రామంలోని వైసిపి నాయకులు అండతో చెరువు పాట పాడకుండా కబ్జా చేసి చేపల చెరువుగా మార్చి అడిగితే నేను పొలం కొన్నాను. తనకు అధికారం ఉందని దురుసు సమాధానం చెప్తున్నాడని, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సర్పంచ్, ఇరిగేషన్ అధికారులు కాసులకు కక్కుర్తి పడి నిమ్మకుండి పోయారని వారికి తెలియకుండా చెరువును కబ్జా చేసి చేపలు వదిలి పెంచే సాహసం చేయరని వారు ఆరోపిస్తున్నారు. అధికారులు ఈ విషయాన్ని పరిశీలించి గ్రామస్తులకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

'మాలేపాటి'కి టిడిపి శ్రేణులు పరామర్శ



ప్రజాశక్తి-కావలి : టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాలే పాటి సుబ్బానాయుడుకు తీవ్ర అస్వస్థత ఏర్పడింది. ఐ.సి.యు.లో కూడా పెట్టడం, ఆ తరువాత ఆరోగ్యాంగా కోలుకు న్నారు. ఈ నేపథ్యంలో టిడిపి జిల్లా, నియోజకవర్గ నాయకులు, శ్రేణులు, అయన ఇంటికి వెళ్లి పరామర్శిస్తున్నారు. నెల్లూరు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ మంగళవారం నెల్లూరులోని సుబ్బానాయుడు నివాసానికి చేరుకొని, ఆయనను కలిసి కాసేపు మాట్లాడారు. కావలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ రైతుసంఘ అధ్యక్షులు పులి సుధాకర్, కొంతమంది రైతులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ టిడిపి నాయకులు మాలేపాటి సుబ్బానాయుడుని కలిసి రైతు సమస్యలపై కాసేపు చర్చించారు. దగదర్తి మండల టిడిపి శ్రేణులు ఈరోజు ఉదయం సుబ్బానాయుడుని కలిసి ఆయా గ్రామాల సమస్యలపై సమస్యలపై కాసేపు చర్చించారు. దగదర్తి మండలంలోని యువకులు, కావలి పట్టణ టిడిపి సీనియర్ నాయకులు అత్యధిక సంఖ్యలో కావలి నియోజకవర్గ టిడిపి నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు నివాసానికి వెళ్లి, వారిని కలిసి పరామర్శించారు.

బిట్రగుంట రైల్వే అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-బిట్రగుంట

రైల్వే అభివృద్ధి కోసం తన చివరి రక్తపుబొట్టు వరకు పోరాడుతానని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ అన్నారు. ఇటీవల కాలంలో బిట్రగుంట్ల ఉన్న రిజర్వేషన్ కౌంటర్‌ను తొలగించడంపై



మాట్లాడుతున్న నాయకులు

రైల్వే అభివృద్ధి కమిటీ పిలుపునిచ్చిన రైలు రోకో కార్యక్రమానికి రైల్వే పోలీస్ ఉన్నతాధికారులు మంగళవారం అభివృద్ధి కమిటీ నేత షేక్ నూరుద్దీన్ ను కలిసి రైల్‌రోకో చట్ట విరుద్ధమని, రైల్‌రోకో వంటి కార్యక్రమాలను విరమించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నూరుద్దీన్, బోగోలు మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు నాయకులు చల్ల నరహరి మాట్లాడుతూ బిట్రగుంట రైల్వే పరంగా రోజురోజుకు దిగజారి పోతుందని, ఎంపిలకు, కేంద్ర మంత్రులకు, రైల్వే ఉన్నత అధికారులకు పలుమార్లు అర్జీలు ఇచ్చిన ఫలితం శూన్యమని, రైల్వే పరంగా అభివృద్ధి కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధమని, ప్రజల అవసరాల కోసం రైల్వే పని చేయాలే తప్ప రైల్వే ఆదాయం కోసం కాదని, కరోనా సమయంలో ఆగిన ట్రైన్లను తిరిగి పునద్ధరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ నాయకులు బత్తుల రవిచంద్ర, ఏకే భాగ్యరాజ్, వ్యాపార సంఘ నాయకులు శశి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జహీర్, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి సునీల్ బిట్రగుంట అభివృద్ధి కమిటీ నాయకులు మునిస్వామి వేణుగోపాల్, రమేష్ బాబు, నవీన్ షబ్బీర్, సుభాని, తదితరులు పాల్గొన్నారు.

మాజీ వలంటీర్‌కు రామిరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కావలి

ఇటీవల టిడిపి మద్దతు దారుల దాడిలో తీవ్రంగా గాయపడి హాస్పిటల్‌లో చికిత్స పొంది మంగళవారం ఇంటికి వచ్చిన వైసిపి కార్యకర్త, మాజీ వలంటీర్ హన్మకొండ రాజీవ్‌కుమార్ (నటరాజ్)ను కావలి మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కావలి నియోజకవర్గంలో ఎటువంటి అరాచకాలు చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. వైసిపి నాయకులు, కార్యకర్తల ఇళ్ళకి వెళ్లి వారిపై వారి ఆస్తులపై దాడులు చేయడం హేయమైన చర్యని తెలిపారు. డ్యాన్స్ నేర్పిస్తూ చిన్నచిన్న డ్యాన్స్ కార్యక్రమాలు చేసుకొని వాటి ద్వారా జీవనం పొందుతున్న హన్మకొండ రాజీవ్ కుమార్‌ను వైసిపి మద్దతుదారుడు అనే కారణంగా 15మంది టిడిపి



పరామర్శిస్తున్న మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి

మద్దతుదారులు మూకుమ్మడిగా దాడి చేయడం మంచి పద్ధతి కాదని ఇటువంటి అరాచకాలను ప్రోత్సహిం చడం నూతన ఎంఎల్‌ఎకు తగదని వారు తెలిపారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది అభివృద్ధి చేయడానికి, ప్రజలకు మేలు చేయడానికి, మాత్రమే అని, అభివృద్ధికి తాము కూడా సహకరిస్తామని, ఇటువంటి అరాచకాలు సృష్టిస్తే ప్రజలు సహించరని, అటువంటి వారిని ప్రజలు గమనిస్తూ ఉంటారని తెలిపారు. కావలి నియోజకవర్గంలో ఒక వర్గానికి చెందిన మీడియా కావలి పట్టణం మున్సిపాలిటీ పరిధి లో 125 ఎకరాల భూమిని కబ్జా చేశారని, దానికి తాను సహకరించానని, తనపై అభూత కల్పనలు సృష్టిస్తున్నారు. ఒకవేళ అటువంటి కబ్జాలు జరిగివుంటే ఎక్కడ జరిగింది.. వాటికి సంబంధించిన ఆధారాలతో సహా నిరూపించాలని మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కోరారు.

శ్రీప్రియకు గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి-బిట్రగుంట



విశ్వనాథ రావు పేట పంచాయతీలో నివసిస్తున్న శ్రీ పద్మావతి క్లాత్ సెంటర్ ప్రొప్రైటర్ ఇమ్మడి శెట్టి వెంకటేశ్వర్లు, కళ్యాణి దంపతుల కుమార్తె ఇమ్మడిశెట్టి శ్రీప్రియకు కర్నూలు ట్రిబుల్ ఐటిఐ డిఎం స్నాతకోత్సవాల్లో కాలేజ్‌లో ఇసిఇ గ్రూప్ నాలుగో సంవత్సరం మొదటి ర్యాంక్ సాధించినందుకు నీతి అయోగ్ సభ్యుడు డాక్టర్ సర్వత్‌కుమార్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఇమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కర్నూలు ట్రిబుల్ ఐటీ కాలేజీలో మొదటి సంవత్సరం నుండి శ్రీ ప్రియ ఇసిఇ గ్రూపులో కాలేజీ టాపర్ వచ్చిందని, భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా పెట్టుకుని చదువుతుందని, గోల్డ్‌మెడల్ రావడం తమ కుటుంబ సభ్యులకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. శ్రీప్రియ మాట్లాడుతూ భవిష్యత్తులో పిహెచ్‌డి చేయడమే తన లక్ష్యమని తెలిపారు.

బామా సుధాకర్ రెడ్డికి నివాళులు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణానికి చెందిన లేబాకుల సుధాకర్ రెడ్డి ప్రభుత్వరంగ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగి బాలసుబ్రమణ్యం ఆర్ట్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ సంస్థ స్థాపించిన లేబాకుల సుధాకర్ రెడ్డి పార్థీవ దేహానికి మంగళవారం కావలి మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మితో సహా హాజరై, పూల వేసి, నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

ఆత్మగౌరవ సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఉదయగిరి

జులై7న వరంగల్లో జరిగే మాదిగల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బకీర్ జాషువా పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ ఆవిర్భవించి 30సంవత్సరాల పూర్తవుతున్న నేపథ్యంలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరుగు మాదిగల ఆత్మగౌరవ కవాతు సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ముందు రోజు జూలై 6న మండల స్థాయిలో జెండాలు ఆవిష్కరించి మధ్యాహ్నం నుండి వరంగల్లో జరుగు సభను జయప్రదం చేయాలన్నారు. దాదాపుగా 10 లక్షల మంది హాజరవుతున్న ఈ మహా సభకు ప్రతిగ్రామంలోని మాదిగ సోదరులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే జిల్లా సీనియర్ నాయకులు బెజవాడ బాల గురయ్య మాట్లాడుతూ ఆత్మగౌరవ కవాతు సభకు వచ్చే వారందరూ విధిగా డ్రెస్‌కోడ్‌ను తెల్ల చొక్కా, నల్ల ప్యాంటు కండువాలు ఖచ్చితంగా ధరించి కవాతు సభను జయప్రదం చేయాలన్నారు.

రూ.20వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-కావలి

పక్షవాతంతో బాధపడుతున్న స్నేహితుడు షేక్.బాదుల్లాకు హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా తన స్నేహితుల సహకారంతో మంగళవారం రూ.20వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఘనిబాషా మాట్లాడుతూ తన బాల్యమిత్రుడు కావలి పట్టణ 23వ వార్డు నివాసి షేక్.బాదుల్లాకు మే 2న రాత్రి 11గంటలకు హై. బి.పి.తో పక్షవాతం వచ్చి, కుడి కాలు, కుడి చేయి, నోటిమాట పడిపోయాయని, బాదుల్లా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తుండేవాడని, రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి కాబట్టి ఆ కుటుంబ పరిస్థితి తెలుసుకున్న తోటి స్నేహితులు తాముున్నామని ముందుకు వచ్చి వారికీ చేతనైన సాయం అందిస్తున్నామన్నారు. హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్.ఘనీబాషా మాట్లాడుతూ స్నేహం చేస్తే ఇంతలా ఆదరించిన స్నేహితులం దరినీ అభినందించారు. ఇప్పుడిప్పుడే నడుస్తున్న బాదుల్లా ముఖంలో చిరునవ్వులో ఆనందం చూసి స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్.ఘనీబాషా, షేక్.బాదుల్లా, తండ్రి షేక్.ఖాసీం ఉన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్లు వరం లాంటివని ఎన్‌సిసెల్ అధ్యక్షులు తాతపూడి లాభాన్, బిసిసెల్ అధ్యక్షులు మానం కొండలరావు యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని వేంపాడులోని యుపి పాఠశాలలో విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఎంఇఒ సాహుద్దీన్ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు పరుచూరి మాలకొండయ్య, వెంకటేశ్వర్లు, గురవయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నూతలపాటి వెంకటనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు బసవయ్య, చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కావలి : కావలి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టణంలోని రాము హోటల్ ఎదుట ట్రంక్ రోడ్ మీద మోటార్ సైకిల్ మీదవెళుతున్న ఇద్దరు వ్యక్తులను లారీ ఢీకొనగా సాలి రాఘవేంద్ర (38) అనే వ్యక్తి మృతి చెందాడు. కాగా మృతుడిని బైక్ ఎక్కించుకుని శివశంకర్ అనేవ్యక్తి కొల్లూరుపాడు నుండి నెల్లూరు సమీపాన ఉన్న రాజుపాలెంకు పోవుచుండగా మార్గం మధ్యలో కావలి టౌన్లో ఈ ప్రమాదం జరిగిందని ఒకటో పట్టణ ఎస్.ఐ.అంబేద్కర్ తన రిపోర్టులో పేర్కొన్నాడు.

కష్టపడితే ఫలితం తథ్యం

ప్రజాశక్తి-ఉదయగిరి :



మాట్లాడుతున్న నాయకులు

కష్టపడే వారికి విజయం తథ్యమని రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ కటారి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఎస్ డబ్ల్యు ఎఫ్ డిపో కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర కమిటీ నిర్ణయాలను వివరించారు. కష్టపడే వ్యక్తులను ప్రతి ఒక్కరూ గుర్తిస్తారని కష్టపడి కమిటీ సభ్యత్వాన్ని సభ్యుల సంఖ్యను పెంచాలన్నారు. అనంతరం పలువురు నాయకులు పార్టీ సమావేశం ముఖ్య ఉద్దేశాలను వివరించి ప్రస్తుత పరిస్థితులలో చేపట్టే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్మిక సమస్యల పరిష్కారానికి చేపట్టే ప్రతి కార్యక్రమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, కృష్ణయ్య, ఉపాధ్యక్షులు ఎస్థాని బాషా, సిఐటియు నాయకులు నాగేశ్వరరావు, పరివదిన్ భాషా, సభ్యులు పాల్గొన్నారు.

శేషారెడ్డికి నివాళులు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణానికి చెందిన లేబాకుల సుధాకర్ రెడ్డి సోదరుడు లేబాకుల శేషారెడ్డి (69) మంగళవారం చనిపోయారు. ఆయన పార్థీవదేహానికి కావలి మాజీ ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అత్యంత సన్నిహితులైన లేబాకుల సుధాకర్ రెడ్డి, శేషారెడ్డిలను కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు.


పలుచోట్ల 'బడికి పోతా..'

ప్రజాశక్తి-దగదర్తి : పిల్లలకు మంచి భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పాఠశాలల్లో చేరిపించాలని విద్యాశాఖాధికారి ఎం.భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్చే కార్యక్రమంలో భాగంగా "నేను బడికి పోతా" కార్యక్రమంను మండలంలోని రామలింపురం ఉన్నత పాఠశాలల్లో మంగళవారం ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బరామి రెడ్డి, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : నేను బడికి పోతా కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులతో మండల స్థాయి సమీక్ష సమావేశంను మండల అభివృద్ధి అధికారి డి.ఈశ్వరమ్మ, ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పడి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : నేను బడికి పోతా ప్రభుత్వ కార్యక్రమంపై అవగాహన కోసం స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల నుంచి కలిగిరి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బడి బయట పిల్లలను బడిలో చేర్చేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు విద్యాశాఖ అధికారి జి.సురేష్ తెలిపారు. పనిబాట కట్టకుండా బడిబాట పట్టేందుకే పై కార్యక్రమాన్ని ఎంపిడిఒ ఎం.రంగ సుబ్బారాయుడు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి చెంచు కృష్ణారెడ్డి ఎంఆర్‌సి సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కాకర్ల'కు స్వాగతం



ప్రజాశక్తి-వరికుంటపాడు

ఎంఎల్‌ఏగా ప్రమాణ స్వీకారం చేసి మొదటగా నియోజకవర్గ కేంద్రమైన వింజమూరు వస్తున్న ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌కు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నుండి ఎంఎల్‌ఏగా అఖండ మెజార్టీతో గెలిచి ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా ఉదయగిరి నియోజకవర్గంలో అడుగుపెడుతున్న సందర్భంగా జలదంకి మండలం ప్రారంభమైన విజయోత్సవ ర్యాలీలో ఆయనను మండల టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి ఘన స్వాగతం పలికామన్నారు.

వైసిపి అగడాలకు అడ్డుకట్ట

ప్రజాశక్తి-కోవూరు : మండల పరిధిలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో గత ప్రభుత్వంలో చేసిన అక్రమాలకు గ్రామస్తులు అడ్డుకట్ట వేశారు. వివరాల్లోకెళ్తే కొల్లారెడ్డి రామచంద్రారెడ్డి అనే రైతు ఎకరం పొలం అర ఎకరా పొలంలో శివాయి ఉందని వైసిపి నాయకుడు నలుబోలు సుబ్బారెడ్డి కొల్లారెడ్డి రామచంద్రారెడ్డి పొలాన్ని ప్రభుత్వం తీసుకుం టుందని అతన్ని భయభ్రాంతులకు గురిచేశాడు. నీ భూమిని ప్రభుత్వం వారు తీసుకోకుండా ఉండాలంటే నాకు 9 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ రైతు చేసేదేమి లేక ఐదు లక్షల ఒప్పందం కుదిర్చికున్నాడు. ఐదు లక్షల రూపాయలు తీసుకొని మిగతా 4 లక్షలు కూడా తీసుకురా లేదంటే నీ భూమిలో గవర్నమెంట్ భవనం నిర్మిస్తానని పెద్ద గొయ్యి తీశాడు. ఆ రైతు చేసేదేమీ లేక తనకు ఇచ్చిన 5 లక్షల రూపాయల కోసం ఇంటి చుట్టూ తిరగ సాగాడు. ఎంత తిరిగినా సుబ్బారెడ్డి సమాధానం చెప్పకపోవడంతో ఆగ్రహించిన ఆ రైతు మంగళవారం ఉదయాన్నే జెసిబి తీసుకొచ్చి తన పొలంలో ఉన్న గుంటను పూడ్చి తన పొలాన్ని స్వాధీనం చేసుకున్నాడు.

పిల్లలను బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి-కోవూరు : బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, పాఠశాల పునః ప్రారంభమైన నేపథ్యంలో సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, ఎంఇఒ-2 వై చెంచు లక్ష్మమ్మ స్టవ్ బీడీ కాలనీ, చంద్రమౌళి నగర్ లోని గిరిజన కాలనీలో ర్యాలీగా ప్రదర్శన చేశారు. అధికారులు ఏఎంఒ జి.సుధీర్ బాబు, ఉర్దూ డిఐఎస్ ఖాజా మొహిద్దీన్, ఎపిఒఎ ప్రసాద్, ఐటీడీ ఎఎంఒ శాంతి కుమారి, ప్రధానోపాధ్యాయులు ఎండి జావిద్, కోదండరాం, తదితరులు పాల్గొన్నారు.